TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 230 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, జులై 21, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత

**రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకం ప్రారంభం**
**సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా**
**ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్**
**డిసెబర్ కల్లా అపాయింట్‌మెంట్లు**
**నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం**
**సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**




**హైదరాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి.. (మిగతా 7వ పేజీలో..)

## నేటి ఢిల్లీకి సిఎం రేవంత్

**రేండ్రోజుల పాటు ఢిల్లీలోనే మకాం**
**కాంగ్రెస్ అగ్రనేతలో చర్చలు**
**మరోమారు పలువురు కేంద్రమంత్రులతో భేటీ**

**హైదరాబాద్,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరా బాద్ నుంచి రేంవత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు.. పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రి వర్గ విస్తరణతో పాటు కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పదవుల పంపకం పూర్తవ్వడంతో.. మిగిలిన పదవులు ఎవరెవరికి కేటాయించాలి.. పదవులు దక్కని సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా అధిష్టానంతో రేవంత్ చర్చించనున్నారు. మరోవైపు వరంగల్‌లో ఏర్పాటుచేయబోయే భారీ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంతో రాహుల్‌తో సభ పెట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంలో రాష్ట్ర నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్‌కు రేవంత్ తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. విభజన హామీల అమలుతో పాటు.. కొత్త రుణాలు, ప్రాజెక్టుల మంజూరుపై వివిధ శాఖల మంత్రులతో సమావేశమవుతారు. రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉంది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై చర్చించనున్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీని కలవనున్నారు. పార్టీకి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తుండటంతో మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించి.. ఎవరిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకోవాలనేదానిపై రేవంత్ చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించడంతో పాటు.. చేరికల అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పీసీసీ చీఫ్ ఎంపికపై ప్రస్తుత ఢిల్లీ పర్యటనలో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. గత ఢిల్లీ పర్యటనలోనే పీసీసీ చీఫ్ ఎంపికపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ.. పార్టీలో ఏకాభిప్రాయం రాకపోవడంతో పీసీసీ చీఫ్ ఎంపిక వాయిదాపడింది. ఈసారి మాత్రం కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఇన్స్పెక్టర్

**హైదరాబాద్,జూలై20(పీపుల్స్ మోటివేషన్) :**

ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పురేందర్ రెడ్డిపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. అతడిని హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ సైబరాబాద్ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్‌స్టేషన్ లో పిర్యాదు చేసిన మహిళతో ఇన్‌స్పెక్టర్ అసభ్య చాటింగ్ చేశాడు. దీంతో బాధితురాలు సైబరాబాద్ సీపీని ఆశ్రయించింది. సీఐ చేసిన చాటింగ్ వివరాలను సీపీకి చూపించింది. అందంగా ఉన్నావు.. చెప్పిన ప్లేస్‌కి రావాలంటూ సీఐ ఆమెకు మెసేజ్‌లు పెట్టాడు. దీంతో సీపీ అతడిపై చర్యలు తీసుకున్నారు.

## యూట్యూబర్ శ్రీరెడ్డిపై కేసు

**కర్నూలు,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

సినీ నటి, యూట్యూబర్ శ్రీరెడ్డిపై కర్నూలు మూడో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనితపై ఎన్నికలకు ముందు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పలు వీడియోలను శ్రీరెడ్డి విడుదల చేశారు. శ్రీరెడ్డి అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కర్నూలుకు చెందిన తెదేపా నాయకులు మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు పలు సెక్షన్ల కింద శ్రీరెడ్డిపై కేసు నమోదు చేశారు.

## ఎపిలో ఎడతెరిపి లేకుండా వర్షం



**పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు**
**ప్రకాశం బ్యారేజీ నుంచి నీటి విడుదల**
**పలు జిల్లాల్లో ప్రత్యక్ష చర్యల్లో కలెక్టర్లు**


**అమరావతి,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

గత రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఏపీలోని పలు జిల్లాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తాయి. విశాఖ జిల్లాలో భారీ వర్షాల కారణంగా విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ జలాశయం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. తాండవ జలాశయం ప్రస్తుత నీటిమట్టం 365 అడుగులుగా ఉంది. మరోవైపు తాడిగిరి వంతెన పైనుంచి వరద ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షానికి అనకాపల్లి జిల్లాలో వరినాట్లు కొట్టుకుపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించుకోవాలని (మిగతా 7వ పేజీలో..)

## రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రత

**ప్రజల్లో ఆగ్రహానికి దారితీసేలా అరాచక పాలన**
**పార్లమెంటులో అరచాకాలపై గళమెత్తండి**
**రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయండి**
**ఎంపిల సమావేశంలో వైఎస్ జగన్ సూచన**

**అమరావతి,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**



రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యం జరిగిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌సీపీని అణగదొక్కడం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సాధ్యం కాదని, పైగా ఈ అరాచక పాలన ప్రజల్లో ఆగ్రహానికి దారి తీస్తుందని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో హత్యలు, దాడులు, ఇతర హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలని పార్టీ ఎంపీలకు సూచించారు. రాష్ట్రపతి పాలనకు డిమండ్ చేయాలని ఎంపీలకు జగన్ సూచించారు. చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికల పంపాలని తెలిపారు. పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్ట పడదన్నారు. రేపు అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలుపుతామన్నారు. బుధవారం నాడు ఢిల్లీలో నిరసన తెలుపుతామన్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోంమంత్రుల అపాయింట్‌మెంట్లను కోరానని... అధికారంలో ఉన్న పార్టీ, అధికారంలో లేని పార్టీమీద దాడులు చేయడం అనేది ధర్మమా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి (మిగతా 6వ పేజీలో..)

## నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

**అత్యతంత సుందరగా ఆలయ అలంకరణ**

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

**సిసి కెమెరాల ఏర్పాటు..పటిష్ట బందోబస్తు**

6



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## సంపాదకీయం

### బడ్జెట్ సమావేశాలు ఆదర్శంగా సాగాలి !

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కాబోతున్నాయి. బడ్జెట్ కేటాయింపులు ఎలా ఉండబోతున్నాయన్న ఆసక్తి నెలకొంది. అయితే గతంలో కన్నా ఇప్పుడు ఏకపక్ష నిర్ణయాలకు ఆస్కారం ఉండకపోవచ్చు. ఇకపోతే ఎన్‌డిఎ భాగస్వాములుగా ఉన్న టిడిపి, బీహార్ జనతాదళ్ వంటి పార్టీలు ప్రజల సంక్షేమం దృష్ట్యా తమ ప్రభావం చూపగలగాలి. మోడీ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోగలగాలి. ఈ క్రమంలో ఈ సారయినా ప్రజా సమస్యలపై చర్చిస్తారా అన్నది చూడాలి. విపక్షాలు కూడా ఏ మేరకు ప్రతిభావంతంగా సమస్యలపై చర్చకు అవకాశం వచ్చేలా చేస్తాయో చూడాలి. ఇందిరాగాంధీ,పివి నరసింహా రావు, వాజ్‌పేయి హయాంలో సమస్యలపై చర్చించే వారు. గత పదేళ్లుగా ఆ ఆనవాయితీని మోడీ దెబ్బ తీసారు. సమగ్ర చర్చ అన్నదానికి అవకాశం లేకుండా పోయింది. బయట పెద్దపెద్ద మాటలు మాట్లాడు తున్న ప్రధాని మోడీ కూడా మణిపూర్ తదితర అంశాలపై చర్చించాలి. మణిపూర్ దారుణాలతో పాటు,అధిక ధరలు, జిఎస్టీ, రూపాయి పతనంపై చర్చించాలి. నిజానికి ప్రభుత్వాలు చేయాల్సిన పనులు సక్రమంగా చేస్తే సమస్యలు రావు. అలాంటి పనులు చేయడం లేదు. ప్రజల గురించి ఆలోచించడం నేర్చు కోవాలి. ధరల పట్టికలను ముందరేసుకుని, దానిపై పడుతున్న జిఎస్టీ భారాలను చంద్రబాబు, నితీశ్ తదిత రులు చర్చించాలి. సమస్యలను చూస్తే విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరు మారాలి. ఏం చేస్తే దేశం బాగుపడుతుందో ఆలోచించే నేతలు లేకుండా పోయారు.పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. రాజకీయంగా తమకు అనుకూలంగా ఉండే నిర్ణయాలు తీసుకోవడంలో చూపించే శ్రద్ధ ప్రజల బాగు గురించి ఆలోచన చేయడం లేదు. గత పార్లమెంట్ సమావేశాల తీరు ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. కనీసం ఇప్పుడైనా సమస్యలపై చర్చించాలి. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న మోడీ ఇప్పుడు సహచర మిత్రులు సలహాలతో ముందుకు సాగాలి. ఏకపక్ష నిర్ణయాలు పక్కన పెట్టాలి. గతంలో కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా సమస్యలపై సమగ్ర చర్చ జరిగేది. సమస్య తీవ్రత దేశానికి తెలిసి వచ్చేది. కానీ గత దశాబ్ద కాలంలో అలాంటి అవకాశం రాకుండా ప్రభుత్వం నిరంకుశంగా ముందుకు సాగింది. బడ్జెట్ కేటాయింపులు మొదలు, చర్చల్లోనూ నిరంకుశంగానే వ్యవహరించారు. ఈ క్రమంలో నిర్మలా సీతారామన్ రాష్ట్రాల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్నారా లేదా అన్నది బడ్జట్ పద్దుల్లో తేలనుంది. విపక్షాలు వివిధ అంశాలపై ఆందోళనకు దిగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉభయ సభలు వాయిదా పడుతూ వస్తున్న ఆనవాయితీని ఈ సారైనా పక్కన పెడతారా అన్నది చూడాలి. ప్రభుత్వం అన్ని సమస్యలను చర్చిస్తామని అంటున్నందున చర్చలకు అవకాశం ఇవ్వాలి. ప్రధానంగా ధరల పెరుగుదల,జిఎస్టీ వడ్డింపులు,ద్రవ్యోల్బణం పై చర్చకు అవకాశం ఇవ్వాలి. అయితే పార్లమెంట్ రూల్స్ మేరకు ఏ సమస్య అయినా ఓ ఆర్డర్‌లో చర్చించాల్సి ఉంటుంది. ఏదో ఒక రూల్ కింద మాత్రమే సమస్యను ప్రస్తావించాలి. అయితే విపక్షాలు ఆ పనిచేయకుండా గందరగోళంతో బయటకు రావాలని, ఆ పూటకు తమ డ్యూటీ అయిపోయిందన్న రీతిలో ప్రవర్తించరాదు. విపక్షాలు కూడా రాజకీయ విన్యాసాలు పక్కన పెట్టి సమస్యలపై చర్చకు సహకరించాలి. ప్రభుత్వం కూడా అత్యవసర సమస్యలను గుర్తించి చర్చకు సహకరించడం అలవాటు చేసుకోవాలి. లేకపోతే ప్రభుత్వమే చర్చకు ముందుకు రావాలి. నిర్ణయం ఏదైనా చర్చించి ఎందుకు ఈ నిర్ణయాలు తీసుకున్నామో ప్రజలకు చెప్పాలి. ప్రధానంగా జిఎస్టీతో కలుగుతున్న దుష్పరిణా మాలను సమగ్రంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలు చర్చకు సన్నద్ధంగా ఉండాలి. ఆదాయం కోసం ఇబ్బడిముబ్బడిగా వసూళ్లకు తెగించిన మోడీ సర్కార్ సామాన్యుల గురించి, పేదల గురించి, దేశం గురించి ఆలోచించడం లేదు. నిజంగా సమస్యలను చర్చించి అమలు చేయాలన్న సదాశయం కూడా మోడీలో కానరావడం లేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో కేంద్రం ఘోరంగా విఫలం అయ్యిందనడం లో ఎలాంటి సందేహం అక్కర్లేదు. దీని కారణంగా దేశ ప్రజల జీవితాలు అస్తవ్యస్తం అవుతోంది. మోడీ ప్రభుత్వ అసమర్థత నిర్ణయాల కారణంగా దేశంలో నిత్యవసర వస్తువుల ధరలకు రెక్కలు వచ్చాయి. బ్లాక్ మార్కెట్ పెరగింది. బ్యాంకులు దివాళా తీస్తున్నాయి. ఆర్థికరంగం దివాళతో సామాన్యులు సతమతమవు తున్నారు. బ్యాంకుల తీరు కారణంగా సామాన్యులకు సక్రమమైన సేవలు అందడం లేదు. ఎగవేతదారులకు పెద్దపీట వేస్తున్నారు. రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు డబ్బుల పందేరంతో ఖజానాలను దివాళా తీయిస్తున్నారు. దేశంలో ఆహరాధాన్యాల ధరలు పెరుగుతుంటే.. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలోనూ మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి నిరంకుశంగా వ్యవహరించడం ఏరకమైన పాలన అంటరో తెలియ చేయాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తాయి. యమునా నది ఉప్పొంగి ఢిల్లీ నగరం వరదలో మునిగి పోయింది. ఇలాంటి సమస్యలను గుర్తించి చర్చించ డం ద్వారా ప్రత్యామ్నాయం ఆలోచన చేయాలి.పెట్రోల్, డీజెల్ ధరలను అదేపనిగా పెంచేయడం ద్వారా సాధారణ ప్రజల జీవితాలను దుర్భరం చేసిన ప్రధాని మోడీ ప్రభుత్వం బియ్యం,పెరుగు వంటి పదార్ధాల పైనా వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) ను విధించి వారిపై అసాధారణమైన జీవన భారాన్ని మోపింది. ఇవన్నీ చర్చనీయ అంశాలే. తాము అద్భుత పాలన అందిస్తున్నామని ప్రకటించు కుంటున్న మోడీ గణం ఇవన్నీ చర్చకు వచ్చేలా చేయాలి. పార్లమెంట్ సమావేశాల ప్రారంభంతో విపక్షాలు సమస్యలపై గళమెత్తడం మొదలెట్టాయి. మోడీ సర్కార్‌కు నిజాయితీ ఉంటే, ఉభయసభల్లో విపక్షాలకు చర్చించే అవకాశం ఇవ్వాలి. కేంద్రం ప్రతిపక్షాల సమస్యలు విని పరిష్కరించడం అలవాటు చేసుకోవాలి. ఎవరు అధికారంలో ఉన్నా చేయాల్సింది ఇదే.




# ఊరట కలిగిస్తున్న రుణమాఫీ

**అనర్హులకు ఆపేయడం మంచి పరిణామం**
**జిల్లా రైతాంగంలో ఆనందోత్సాహం**



**నిజామాబాద్,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

తాజాగా రైతురుణమాఫీ కొంద ఆదుకున్నదని జిల్లా రైతాంగం అభిప్రాయ పడుతోంది. గతంతో పోలిస్తే ఈ మాఫీ తమకు ఊరట కలిగించేదే అని అన్నారు. గతంలో మాఫీ పేరుతో ప్రకటనలు ఇచ్చినా అమలు కాలేదన్నారు. అనర్హులకు రుణయాఫీ చేయకపోవడం, రైతు భరోసా ఇవ్వకపోవడం మంచి నిర్ణయమని అన్నారు. గతంలో కార్లలో తిరిగే వారు డబ్బులు పోగేసుకునేందుకు వచ్చే వారని అన్నారు. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులన్ని గతేడాది వరదనీటిలో కొట్టుకు పోయాయి. సకాలంలో బ్యాంకు రుణాలు అందకపోయినా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి పంటలు సాగుచేశామని జిల్లా రైతులు వాపోతున్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరితో పాటు మొక్కజొన్న, పసుపు పంటలు వేస్తున్న రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. నష్టపోయిన పంటలకు, ఆస్థులకు పరిహారం అందించాలన్న డిమాండ్ సర్వత్రా నెలకొంటోంది. ఇదిలావుంటే ప్రకృతి వైఫరీత్యాల కారణంగా జరిగిన నష్టాలకు కేందప్రభుత్వమే పరిహారం అందించాల్సి ఉంటుందని అధికార బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోగా, అతివృష్టి, అనావృష్టి కారణాల వల్ల పంటలను కోల్పోయే రైతులకు నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవడం లేదు. కంటితుడుపు చర్యలకే పంట నష్టం సర్వేలు జరుగుతున్నాయి. పంట నష్టం గురించి అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చినప్పుడు తమకు ఎంతో కొంత నష్టపరిహారం వస్తుందని ఆశ పడుతున్నారు. వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు, ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షం, వడగండ్లు, కరువుతో పంట నష్ట పోయిన పరిహారం అందక రైతులు అ ప్పుల ఊబిలో కూరకపోతున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం బీమా నిబంధనలు సడలించి గతంలో ఫస ల్ బీమా యోజన పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం లో బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతులతో పాటు పొందని రైతులకు అవకాశం కల్పించేవారు. పంట రుణాలు పొందిన రైతులకు బీమా తప్పని సరి. రుణాలు పొందిన వారు ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాల్సి ఉంటుంది. ఎకరం చొప్పున ప్రీమియం చెల్లించడం ద్వారా పైరు నాటు వేసినప్పటి నుంచి కొత కోసే వరకు పంట నష్టానికి బీమా కంపెనీలు బాధ్యత వహిస్తుంటాయి.దేశానికి అన్నం పెట్టే రైతన్నకు భరోసా లేకుండా పోతోంది. పంటల సాగు సమయంలో ప్రకృతి వైపరీత్యాలకు రైతన్న తీ వ్రంగా నష్టపోతుండగా, ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలవుతున్నారు. ప్రకృతి వైపరిత్యాలకు దెబ్బతిన్న పంటలకు రైతులను ఆదుకునేందుకు ఫసల్ బీమా పథకం, పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేం దుకు పలు పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్నప్పటికీ అన్న దాతలకు మాత్రం ఎలాంటి ప్రయోజనలు చేకూరడం లేదు. ఈ పథకాలకు ప్రభుత్వాలు మధ్యంతరంగా నిలిపివేయడంతో అమలుకావడం లేదు. పంట నష్టం సర్వేలతోనే అధికారులు సరిపెడుతున్నారు. ఇవి కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి. నష్టం పరిహారం సకాలంలో అందించకపోవడంతో రైతులకు అప్పులే మిగులుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం గతంలో ఫసల్‌భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రకృతి వైఫరీత్యాల సమయంలో దెబ్బతిన్న పంటలకు ఈ పథకం ద్వారా రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించేవారు. ఈపథకంలో లోపాలున్నాయనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ప్రత్యామాయ్నంగా మరో పథకం ఏవి తీసుకురాలేదు. ప్రకృతివైఫరీత్యాలతో మూడేళ్లుగా నష్టపోతున్న రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. రైతులు ఏ కారణంతో చనిపోయిన రైతుబీమా అమలుచేస్తున్న ప్రభుత్వం పంట నష్టపోతే ఆర్థిక భరోసా మాత్రం ఇవ్వడం లేదు.

## కార్పోరేటీకరణతో ఆర్థిక వ్యవస్థకు దెబ్బ

**మోడీ తీరుపై మండిపడ్డ సిపిఎం**

**విజయవాడ,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు. జిఎస్టీ వడ్డింపులపై ఎందుకు చర్చించరని అన్నారు. పార్లమెంట్ ఉన్నదే చర్చలకు కదా అని అన్నారు. ఒకే పన్ను, ఒకే మతం, ఒకే విద్య అమలు చేసేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో దేశంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నిటికీ బీజేపీ ప్రైవేటీకరణ చేసిందన్నారు. అదాని, అంబానీలకు అనుకూలంగా చట్టాలను సవరించిందని విమర్శించారు. రాబోయే కాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు కనుమరుగయ్యేలా చట్టాలను సవరిస్తోందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, నిత్యావసర వస్తువుల విక్రయానికి కార్పొరేటర్లు మాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి రుణాలు ఇప్పించి సహకరిస్తోందని దుయ్యబట్టారు. కార్మిక హక్కులను కాలరాసేందుకు చట్టాలను అమలు చేస్తోందన్నారు. నూతన జలవిధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేస్తోందని గగ్గోలు పెట్టినా వైసీపీ, టీడీపీలు నేడు మోదీ పంచన చేరి ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వామపక్ష కార్యకర్తలు గుర్తించి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మంట కలుస్తున్న కుటుంబ బంధం (చింతన) !

**తిరుమల,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**


కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పాటు, నేను, నా భార్య అన్న కుటుంబం మాత్రమే స్థిరపడుతోంది. బంధాలు, బంధుత్వాలకు విలువలేని కాలం ఇది. ఆస్తుల పంపకాల విషయంలో బంధుత్వాలకు విలువ దక్కడం లేదు. ఆస్తులే పరమావధి అనుకుంటున్న వారు ఎంతకైనా తెగిస్తున్నారు. కొన్ని బంధాలు మనిషి పెరిగి పెద్దయ్యాక ఏర్పరుచుకుంటాడు. స్నేహితులు, జీవిత భాగస్వామి ఇవన్నీ ఈ కోవకే చెందుతాయి. అయితే, ఏ బంధం ఎప్పుడు, ఎందుకు ఏర్పడుతుందో ఊహించలేం. ఒకసారి ముడిపడిన బంధాన్ని తుంచు కోకుండా ఉండటం మన ప్రవర్తనలోనే ఉంటుంది. ఆస్తి కోసం సోదర బంధాన్ని వదులుకోవడానికి సిద్ధపడతారు కొందరు. అదే ఆస్తిపాస్తులకు ఎక్కడ ఎసరు పెడుతుందో అని ఆప్యాయంగా పలకరించే సోదరికి కనిపించకుండా ముఖం చాటేసే వాళ్లూ ఉన్నారు. అవసాన దశలో ఉన్న తల్లిదండ్రులను భారంగా భావించి పేగుబంధా న్ని మరచి వారిని వృద్ధాశ్రమాల్లో పడదోసే ప్రబుద్ధులూ కోకొల్లలు. తన,పర అన్న భేదాలు పక్కన పెట్టి తల్లిదండ్రులతో తలపడడం, అన్నదమ్ములతో ఘర్షణ పడడం, అక్కా చెల్లెళ్లలతో గొడవలు పడడం అన్నది చూస్తున్నాం. కేవలం ఆస్తుల కోసమే ఇలా చేయడం దారుణం. బంధుత్వాలు పుట్టుకతో ఏర్పడతాయి. పుట్టగానే తల్లిదండ్రులనే బంధం కలుగుతుంది. ఆ ఇంట్లో వాళ్లతో రక్త సంబంధం ఏర్పడుతుంది. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, చిన్నమ్మ, పెద్దమ్మ, పెద్దనాన్న, మామయ్య ఇలాంటి బంధుత్వాలు పుట్టుకతో సహజంగా ఏర్పడతాయి. ఏ బంధ మూ శాశ్వతం కాకపోవచ్చు. కానీ, భౌతికంగా జీవించి ఉన్నంత కాలం వాటిని కాపాడుకోవడం మానవ ధర్మం.పసితనంలో అమ్మ తప్ప మరో బంధం తెలియదు. కాస్త పెద్దయ్యాక నాన్న, అన్నదమ్ములు అన్న స్పృహ కలిగి వారితో అనుబంధం పెరుగుతుంది. పెద్దయ్యే కొద్దీ సమాజంలోని రకరకాల వ్యక్తులతో బంధాలు ఏర్పడుతూ ఉంటాయి. అయితే, బంధాలు ఏర్పడటం ఎంత సులభమో, వాటిని నిలుపుకోవడం అంత కష్టం. లౌకిక ప్రపంచంలో అందరూ తోడు కోరుకునేవారే! కానీ, ఒకానొక దశలో ఏ బంధం కోసం అంతగా ఎదురుచూశారో, అదే బంధాన్ని ప్రతిబంధ కంగా భావిస్తుంటారు. అవసరార్థం ఏర్పరుచుకున్న బంధాల్లో ఇలాంటి కప్పదాటు వైఖరులు కనిపి స్తుంటాయి. లౌకిక సమాజంలో ఇలాంటి ఉదంతాలు తరచుగా చూస్తూనే ఉంటాం.

## డాలర్ దూకుడును అడ్డుకునే చర్యలేవీ

**రూపాయ విలువ పతనం అవుతున్నా పట్టింపు ఏదీ**
**దిద్దుబాటు చర్యలపై కానరాని ఆసక్తి**

**న్యూఢిల్లీ,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి తీవ్ర ఒడిదుడుకుల్లోనే ట్రేడ్ అవుతున్నది. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దేశీయ కరెన్సీ.. ఒకానొక దశలో మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 83.72 స్థాయిని తాకింది. దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరిగిన మద్దతు రూపాయిని ముంచేస్తున్నది. రూపాయి మారకం విలువ డాలర్‌తో చూస్తే 83.72 దాటింది. రానున్న రోజుల్లో మరింత పతనం కావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎగుమతుల కంటే దేశ దిగుమతులు ఎక్కువగా ఉండటం, దేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు క్షీణిస్తుండటమే ఇప్పుడు ప్రధానంగా రూపాయి విలువను వేగంగా దిగజార్చుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనిని అడ్డుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అలాగే నిపుణుల సలహాలు తీసుకోవడం లేదు. దేశంలో చర్చ చేయడం లేదు. పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం లేదు. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతుండటం కూడా రూపాయిని ఒత్తిడికి లోనుచేస్తున్నాయని అంటున్నారు. అయితే దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగుస్తుండటం రూపాయికి కొంత జోష్‌ను తెస్తున్నదని ఫారెక్స్ మార్కెట్ ట్రేడర్లు తాజా సరళిని అభివర్ణిస్తున్నారు. పది సంవత్సరాల పాలనలో నరేంద్ర మోడీ సాధించిన ఘనతలు లేదా విజయాలు అంటూ నిత్యం వండి వారుస్తున్న కథనాలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదు. రూపాయిని పట్టుకుంటే తెలిసిపోతుంది. మన దేశం కొనుగోలు చేస్తున్న ముడి చమురు ధర పదేండ్ల నాటి స్థాయికి పెరిగిందన్న వార్తలను కొట్టిపారేయలేం. మంచి రోజుల పేరుతో అధికారాన్ని పొంది బాదిన తీరును, చమురు మీద పెంచిన పన్నులను పక్కన పెడితే రూపాయి విలువ పతనాన్ని అరికట్టలేని అసమర్థత కారణంగా ఈ రోజు మనం ప్రతి పీపాకు పదేండ్ల నాటి కంటే అదనంగా చెల్లిస్తున్నాము. అందువలన పదేండ్ల క్రితం, ఇప్పుడు ముడి చమురు ధర ఒకే విధంగా ఉన్నప్పటికీ మనం చెల్లించే మొత్తం భారీగా పెరిగింది. రూపాయి విలువను కాపాడలేదంటూ నరేంద్ర మోడీతో సహా బిజెపి నేతలందరూ మన్మోహన్ సింగ్ సర్కార్‌ను దులిపి వేశారు. మోడీ సర్కార్ నిర్వాకానికి ఇప్పుడు దేశ ప్రజలందరూ మూల్యం చెల్లించాల్సి వస్తోంది.ఇప్పటికే ఎనిమిది సంవత్సరాల ద్రవ్యోల్బణ రికార్డును మోడీ సర్కార్ అధిగమించింది. పెట్రోలు, డీజిలుకు కూరగాయల సాగుకు నేరుగా సంబంధం లేకున్నా రవాణా,సాగు, ఇతర ఖర్చు పెరిగి వాటి ధరలు కూడా పెరుగుతాయి. చమురు దిగుమతులను తగ్గించి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తానని చెప్పిన నరేంద్ర మోడీ గత ఎనిమిదేండ్లలో ఉన్న ఉత్పత్తిని కూడా కొనసాగించలేని స్థితిలోకి చమురు సంస్థలను నెట్టారు. దేశంలో జనం ధరల పెరుగుదలతో అల్లాడిపోతుంటే రష్యా నుంచి చవకగా దిగుమతి చేసుకున్న ముడి చమురును శుద్ధి చేసి ఐరోపా దేశాల కోసం ఎగుమతి చేస్తున్నారంటే దీని వలన లబ్ది పొందేది ఎవరన్నది ఆలోచించాలి. ఐరోపా దేశాల నుంచి వాటికి ప్రతిగా నరేంద్ర మోడీ పలుకుబడితో తక్కువ ధరలకు సరకులను దిగుమతి చేసుకుంటున్నామా అంటే అదీ లేదు. మొత్తంగా కార్యదక్షత లేని నాయకుడి నిర్ణయాల కారణంగా మనం నష్టపోతున్నాం.



తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆదివారం | జులై | 21 | 2024



# టేస్టింగ్ సాల్ట్.. ప్రాణాలకు ముప్పు...?





**ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు/హోటల్లు**

**కానరాని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆచూకీ!**

**కలెక్షన్లు ఫుల్.. తనిఖీలు నిల్ !**

**టేస్టు అని తింటే.. ఆరోగ్యం బ్లాస్ట్!**

**నిమ్మకునీరెత్తినట్టు వ్యవరిస్తున్న ఆరోగ్యశాఖ, ఫుడ్ సేఫ్టీ తనికీ అధికారులు**

**డోన్, జులై 20 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈ మధ్యకాలంలో చిన్న చిన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ ఇమ్మడి ముమ్మడిగా రోడ్డు పక్కన వెలుస్తున్నాయు. శుచిగా లేకపోయినా రుచి కోసం అంటూ జనాలు క్యూ కడుతున్నారు. ఫైవ్ స్టార్ హెరీటల్స్ ఏమీ తక్కువేమీ కాదు.. అలాగే వేడి. వేడిగా.. గుబాలాలించే వాసనలతో ప్రజలను ఆకర్షిస్తున్నాయి. ఆహారానికి రుచికరం ఆకట్టుకోవాలని ఆహార ప్రియులకు ఆహ్లాదకరంగా రుచిగా నోటికి అందించేందుకు మితిమీరిన టేస్టింగ్ సాల్ట్ జత చేసి వడ్డిస్తున్నారు.. చిన్న పిల్లలు నుండి పెద్ద వాళ్ళ వరకు తినడం వల్ల తినేవారికి తెలియకనే మెల్ల మెల్లగా మంచం బారిన పడుతూ... ఎన్నో రుగ్మతలకు గురువుతున్నారు. అంతేకాకుండా చిన్న వయసులోనే యువత గుండె జబ్బులు బారిన పడిన సందర్భాలను చూస్తున్నాము.. వీటన్నిటికీ కారణం.. ఈ రుచికరమైన ఉప్పు, మన దేశంలో తమిళనాడు లోనే కాక కొన్ని దేశాల్లో టేస్టింగ్ సాల్ట్ (ఉప్పును పూర్తిగా నిషేధించినప్పటికీ కూడా కొన్ని దేశాలలో వినియోగించిన వారిపై కఠిణతరమైన శిక్షలను విధిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వీటి వినియోగం తగ్గినప్పటికీ, వ్యాపారభివృద్ధి కోసం దొంగ చాటుగా వ్యాపారస్తులు వీటిని వినియోగించడం విశేషం! కరోనా తర్వాత భారీగాపెరిగిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు. వాళ్లు వడ్డించే వంటకాలు రుచిగా ఉండటానికి టేస్టింగ్ సాల్ట్ వాడుతుంటారు. అయితే బయట హోటల్స్, రెస్టారెంట్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో దీని వాడకం ఎక్కువగా ఉంటుంది.. చిన్నపిల్లలు ఇష్టంగా తినే నూడిల్స్, పొటాటో చిప్స్, ఫ్రైడ్ చికెన్ వంటి వంటకాలలో వీటి వాడకం మరి ఎక్కువగా ఉంటుంది. నగరాలలోనే గాక గ్రామీణ ప్రాంతాలకు కూడా ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నాగరికత పరిగటంతో గిరాకీ బాగా పెరిగిపోయింది. గ్రామీణ ప్రాంతాలకు పర్యవేక్షణ కష్టతరమే అనుకున్నా.... నగరంలో వీధి వీధికి పెరిగిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ పై ఫుడ్ ఇన్స్పెక్టర్స్ ప్రత్యేక దాడులు జరిపి వీటిని అరికట్టకపోతే జనాలు రోగాల బారనపడి భారీ గానే నష్ట పోతూ .. దీర్ఘ కాలిక అనారోగ్య పరిస్థితులను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. పెరిగిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు వాళ్లు వడ్డించే వంటకాలు రుచిగా ఉండటానికి మోతాదును మించి టేస్టింగ్ సాల్ట్ వాడుతున్నట్లు ఆరోపణలూ ఉన్నాయి.

**అసలు ఏంటి ఈ టేస్టింగ్ సాల్ట్..?**

టేస్టింగ్ సాల్ట్ సాధారణ పేరు మోనోసోడియం గ్లుటామెట్, వంటకాల్లో వాడే టెస్టింగ్ సాల్ట్ ను అజినోమోటో కూడా పిలుస్తారు. అజినోమోటో వాడకం వల్ల శరీర నాడీ వ్యవస్థ బలహీన పడుతుంది.. వైద్య నిపుణుల అభిప్రాయాల ప్రకారం, ప్రాథమికంగా రసాయన పదార్థం అయిన టేస్టింగ్ సాల్ట్ కలిపిన ఆహార పదార్థాలను రోజు తీసుకోవడం వల్ల పార్కిన్సన్స్ మరియు వయోవృద్ధులకు రావలసిన ఆల్జీమర్స్ వంటి వ్యాధులు రావచ్చని, ఈ రుచికరమైన ఉప్పును ఆహార పదార్థాలతో కలిపి క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మొదట వాంతులు, తలనొప్పి, అలసట, ఛాతీపై ఒత్తిడి మరియు గొంతులో, అర చేతుల్లో, అరికాళ్ళలో మంటలు కూడా వస్తాయని వైద్యులు చెప్తున్నారు. ఇప్పటికైనా జాగ్రత్త పడండి...ఇప్పటికైనా ప్రజలారా..! ఆస్తిని మించిన ఆస్తి ఆరోగ్యం అని గుర్తు చేసుకోండి.

# బెల్టు షాపులు ఆపే నాథుడే లేడా...






**దేవనకొండ మండలంలో బెల్ట్ ఫుల్..**
**పట్టించుకోని స్థానిక పోలీసులు..**

**దేవనకొండ, జూలై 20 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలం లో ఉన్న గ్రామాలలో దాదాపు 44 గ్రామాల్లో నేడు పల్లెల్లో గల్లీకొకటి బెల్ట్ షాపులు కర్ణాటక మద్యం బాటిల్ లు వెలుస్తున్నాయి. మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా చేస్తున్నారు. దీంతో ఉదయం నుంచి మొదలుకొని రాత్రి వరకు మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండటంతో బెల్టుషాపులలో మద్యం ఏరులై పారుతోంది. బెల్టుషాపులు లేవని అధికారులు చెబుతున్నా అవి లెక్కల వరకే పరిమితమవుతున్నాయి. ఎక్సైజ్ శాఖ మద్యం పాలసీని తీసుకువచ్చి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించేలా, కల్తీ మద్యాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్టుషాపు నిర్వాహకులకు హద్దు లేకుండా పోతుంది. దీంతో వారి వ్యాపారం మూడు క్వార్టర్లు, ఆరు బీర్లుగా కొనసాగుతోంది. దేవనకొండ మండలంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో ఒకటి నుంచి రెండు బెల్టు షాపులు కర్ణాటక మద్యం నిర్వహణ కొనసాగుతుందంటే ఎక్సైజ్, స్థానిక పోలీసు అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్టుషాపులు సమయపాలన లేకుండా తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటుంది. గ్రామాల్లోని కూలి పనులు



చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు. మండల కేంద్రంలో ఉన్న వైన్స్ షాపు నుంచి మద్యం కొనుగోలు చేసి దేవనకొండ పట్టణానికి మరియు పి కోటకొండ, ఐరన్ బండ, తెర్నేకల్, కరివేముల, కొత్తపేట కుంకనూరు, జిల్లేడుబుడకల తదితర గ్రామాలకు మద్యం బాటిల్లు తీసుకువెల్లి ఒక మద్యం బాటిల్‌పై ఎంఆర్‌పీ రేటు కంటే రూ.50 వరకు అదనంగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు.

గ్రామాల్లో మద్యం అమ్మకాలు సిండికేట్‌గా మారడంతో బెల్టుషాపులు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. షాపులు బెల్ట్ షాపులు గా ధ్యేయంగా గ్రామీణ ప్రాంతాల వారికి విక్రయిస్తున్నారు. మద్యం షాపులను రహదారుల పక్కన నిర్వహించరాదని అధికారికంగా వెల్లడించినప్పటికి గ్రామాల్లో రోడ్ల పక్కనే దర్జాగా మద్యం విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

గ్రామాల్లో మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు అనారోగ్యం పాలవడం తో పాటు కుటుంబాలు అప్పుల కొరల్లో చిక్కుకోవడం,గొడవలు వంటి సంఘటనలు చోటు, చేసుకోవడంతో దేవనకొండ మండలంలోని 44 గ్రామాలలో వంటి గ్రామాల్లో మద్యం గ్రామస్తులంతా తీర్మానించారు. సంబంధిత అధికారులకు ఇచ్చారు. ఎక్సైజ్ అధికారులు నిషేధిత గ్రామాల వైపు చూసిచూడనట్లు వ్యవహరించడంతో నెలల్లోనే మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించడం వలన మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే ధారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. గ్రామాల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లరులు, గొడవలు జరగడానికి మద్యం కారణమవుతోంది. బెల్టుషాపుల నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

# భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతున్న గోదావరి

**భద్రాద్రి కొత్తగూడెం,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

భారీ వర్షాలకు గోదావరిలో వరద ఉధృతి అంతకంతకూ పెరుగుతున్నది. భద్రాచలం వద్ద గోదావరి వరద ముంచెత్తుతున్నది. శనివారం మధ్యాహ్నం 4 గంటల వరకు 35 అడుగులకు నీటమట్టం చేరింది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాలు కొనసాగుతున్నందున ఇంకా గోదావరిలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని అధికారులు 44 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరింకు జారీ చేసే అవకాశం ఉండనున్నది. గోదావరిలో 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద జారీ చేస్తారు. వరదల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అధికారులను అప్రమత్తం చేశారు. మరో వైపు భద్రాచలంలోని తాలిపేరు జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. దాంతో అధికారులు ప్రాజెక్టు 26గేట్లు ఎత్తివేశారు. వచ్చిన వరదను దిగువకు వదులుతున్నారు.

# నియోజకవర్గ సమస్యల మీద అసెంబ్లీ సమావేశాల్లో గళం వినిపించండి

**క్రాంతి నాయుడు పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి**

**పత్తికొండ, జులై 20 (పీపుల్స్ మోటివేషన్):-**



పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి మరియు సాధికారత కోసం తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ గారికి పత్తికొండ యువత మరియు పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ తరుపున లేఖ వ్రాయడం జరిగింది. పత్తికొండ నియోజకవర్గంలో యుద్ధ ప్రాతిపదికన యువత కోసం ఉచిత డీఎస్సీ కోచింగ్, బాలికల వసతి గృహం, అన్న క్యాంటీన్, త్రాగునీటి సమస్య, డాక్టర్ల కొరత పైన చర్యలు తీసుకోవాలని కోరారు అలానే దీర్ఘకాలికంగా వలసల నివారణ కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తీరణ మరియు నిర్మాణాలు, చెరువులు పిల్ల కాలువలు ద్వారా నింపడం, ప్రతి గ్రామంలో డిజిటల్ లైబ్రరీ, కార్పస్ నిధులు, నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, వృత్తి విద్యా కోర్సులు, మద్దతు ధర కోసం రియల్ టైమ్ మార్కెట్లు, టమోటా ప్రాసెసింగ్ యూనిట్, ఆటోమొబైల్ అసెంబ్లింగ్ యూనిట్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లాంటి వాటి కోసం రానున్న అసెంబ్లీ సమావేశాల్లో నియోజకవర్గం తరుపున ప్రభుత్వాన్ని అడగాలి అని వీటిపైన పని చేయుటకు మీతో పాటు నియోజకవర్గ యువత తో పాటు కలిసి కృషి చేస్తాం అని తెలియజేశారు.

# అవినీతి కప్పిపుచ్చుకోవడాకే ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సామాజిక తనిఖీల సిబ్బంది కుమ్మకు

**నామమాత్రంగా సామాజిక తనిఖీలు**




**దేవనకొండ, జూలై 20(పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలోని మాచాపురం, నెల్లిబండ, కరివేముల, వెలమకూరు, గ్రామాలలో గత మూడు నాలుగు రోజులుగా జిల్లా సామాజిక రిసోర్స్ పర్సన్స్ తనిఖీలు చేపట్టి ఈరోజు ప్రజలకు తెలియజేయకుండా నామమాత్రంగా ముఖ్య నాయకులకు కార్యకర్తలకు ఆహ్వానాలు పలికి గ్రామ సభలు నిర్వహించినట్లు గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు ఈ సామాజిక తనిఖీలు ప్రజలందరికీ తెలిపితే వ్యతిరేక భావం వస్తుందని భావనతో తెలిపి తెలియనట్లు గ్రామసభలు నిర్వహించారాని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ప్రతి సభ్యునికి తెలియజేసి తనిఖీలు చేయవలసిన పరిస్థితి ఉండగా దానికి విరుద్ధంగా వారికి అనుకూలమైన వ్యక్తులకు తెలియపరచి తూతూ మంత్రంగా గ్రామాలలో సామాజిక తనిఖీలు చేసి నామమాత్రపు చివరి రోజున నామ మాత్రపు గ్రామసభలు నిర్వహించి వెళ్లిపోయారని ఆయా గ్రామాల ప్రజలు తమ బాధలను వెళ్ళబుచ్చారు అక్కడ జరుగుతున్న అవినీతిని కపిపుచ్చడానికి ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తనిఖీలకు వచ్చిన తనిఖీలకు వచ్చిన జిల్లా సామాజిక తనిఖీల సిబ్బంది కుమ్మక్కై వారికి ఇష్టం వచ్చిన రీతిలో ప్రజలందరికీ తెలియజేయకుండా గ్రామాల్లో కొద్దిమందికే తెలియజేసి ఈ సామాజిక తనిఖీలు చేపట్టి చివరి రోజున గ్రామసభలు నిర్వహించుకుని వెళ్లిపోయారని ఆ గ్రామాల ప్రజలు తెలియజేశారు దీనిపై సంబంధిత అధికారులు చర్యలు గైకొని జరుగుతున్న అవినీతిని జిల్లా సామాజిక తనిఖీలు సక్రమంగా చేసి బయట పెట్టవలసిన పరిస్థితి ఉన్నదని ఆయా గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు. అలా చేయని పక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు చేయవలసి వస్తుందని ప్రజలు తెలియజేస్తున్నారు.

# మతోన్మాద శక్తులపై నిరంతరం పోరాటం సిపిఎం

**నంద్యాల, జులై 20 (పీపుల్స్ మోటివేషన్):-**




మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని నరసింహయ్య భవన్ లో సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసు రత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపితో జతకటిన చంద్రబాబు భవిష్యత్తులో ఎంత మేర రానిస్తారో చూడాల్సి ఉందన్నారు. బిజెపి నిర్ణయాల వలన మైనార్టీల నష్టపోతున్నారు అని అన్నారు. తెలుగుదేశం లౌకిక పార్టీ అయితే బిజెపి మతోన్మాద పార్టీ అని పవన్ కళ్యాణ్, బిజెపి ఆర్ఎస్ఎస్ లను సమర్థిస్తున్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీకి ఇబ్బందులు తప్పన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు దాటిందన్నారు. ప్రజలకు ఈ ప్రభుత్వం పై ఆశలు ఎన్నో పెట్టుకున్నారు. సూపర్ సిక్స్ అమలుకై తగిన ప్రణాళికలు ప్రకటించాల్సి ఉందన్నారు. పోలవరం రాజధాని అమరావతి చుట్టూ రాజకీయాలు సాగుతున్నాయి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడమని రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తే అధిక నిధులు వస్తాయన్నారు. ఎన్డీఏలో భాగస్వామ్యమైన టిడిపి ఈ దిశగా ప్రయత్నించాలి. ప్రతిపక్ష పార్టీగా వైసిపి కేంద్ర పట్ల వైఖరి ఏమిటో చెప్పాలన్నారు. ధరల పెరుగుదల నిరుద్యోగం ఆకలి చావులు దేశంలో పెరిగాయి వీటిపై సిపిఎం పార్టీ నిరంతరం పో రాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలోఎ నాగరాజు ఎం నాగేశ్వరావు పి నరసింహ రైతు సంఘం నాయకులు ఎ రాజశేఖర్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు రణధీర్ శ్రీకాంత్ షేబరా ని రత్నమయ సమాన్న గౌస్ సుధాకర్ జిల్లాలోని సిపిఎం పార్టీ శాఖా కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

04 జనరల్ న్యూస్

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి


**శ్రీరంగాపూర్/ వనపర్తి, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**



శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సోప్పరి రమేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ సీఎం రేవంత్ రెడ్డి 2లక్షల రుణమాఫీ చేసి తన హామీలను నిలబెట్టుకున్నారని అన్నారు, రాబోయే కాలంలో మిగతా హామీలను కూడా నెరవేరుస్తారని తెలిపారు. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, రైతన్నకు వెన్నెముకంగా ఉంటుందని వారు మాట్లాడరు.

## ఆది బసవన్న ఆలయం అభివృద్ధికి రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కి వినతిపత్రం

**శ్రీరంగాపూర్/ వనపర్తి, జులై 19 (పీపుల్స్ మోటివేషన్):-**


SREE SHIVA SAI SEVA SAMITHI

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ శివ సాయి సేవ సమితి కోరిక మేరకు ఆది బసవన్న దేవాలయ అభివృద్ధికి మరియు దేవాదాయ శాఖలో దేవాలయాన్ని విలీనం చేయాలని కోరడం జరిగింది. అందుకు గాను నేడు ప్రజా భవన్ లో నిర్వహించిన ప్రజావాణిలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ జిల్లెల చిన్నారెడ్డి వారు మాట్లాడుతూ.. కచ్చితంగా ఆలయ అభివృద్ధికి గతంలోనే 5 లక్షల నిధులు కేటాయించాలని కోరను వాటిని విడుదల చేయాలని సంబధిత అధికారులతో మాట్లాడడం జరిగింది అనీ అన్నారు. అడిగిన వెంటనే స్పందించినా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా చిన్నారెడ్డి కి మరియు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ కి ఆలయ కమిటీ శ్రీరంగాపురం ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీరామ్ యూత్ సభ్యులకు ఘనంగా సన్మానం

**పాఠశాలలో శ్రమదానం చేయడం చాలా గొప్ప విషయం**
**భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలి**
**పాఠశాలలో మిగిలిన పనులను సొంత ఖర్చులతో శుభ్రం చేయిస్తాం**
**ఎవనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్**



**వనపర్తి, జులై 20 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపాలిటీ ప్రాథమిక పాఠశాల చెంచువాడలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించినటువంటి శ్రీరామ్ యూత్ సభ్యులను వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో శ్రమదానం అనే పదాన్ని అందరూ మర్చిపోయారని, స్వచ్ఛందంగా పాఠశాలలో వచ్చి శ్రమదానం చేయడం చాలా గొప్ప విషయం అని, శ్రీరామ్ యూత్ సభ్యులు భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనియాడారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని యువత పద దోవ పట్టకుండా మంచి మార్గంలో పయనించాలని, పెబ్బేరులో శ్రీరామ్ యూత్ ఉన్నటువంటి యువకులకు ఆదర్శమని కొనియాడారు. పాఠశాలలో మిగిలిన పనులను తన సొంత ఖర్చులతో శుభ్రం చేయిస్తానని అక్కి శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. చిన్నరాములు, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, రంజిత్ కుమార్ జిల్లా మాజీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు, జగదీశ్వర్ రెడ్డి, శ్రీరామ్ యూత్ సభ్యులు గోనెల శ్రీకాంత్, గోనెల మూర్తి, సురేష్, పరమేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాం సాగర్‌లోకి భారీగా వరదనీరు

**మత్తడి వాగులోకి చేరుతున్న వరద**

**నిజామాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టు 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1066.30 అడుగులుగా ఉంది. ఎస్సారెస్పీ నీటి నిల్వ సామర్థ్యం 80.5టీఎంసీలు అయితే వరద ప్రవహానికి ప్రస్తుతం 17.662 టీఎంసీలుగా ఉంది. ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరుతుంది. విద్యార్థులు పాఠశాలలకు , ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో ప్రధానమైన ముత్తడి వాగు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు నీటిమట్టం 275.85 మీటర్ల కు చేరింది. మరో రెండు మీటర్లు నీరు చేరితే ప్రాజెక్టు నిండుతుందని ఏఈ హరీష్ తెలిపారు.

# ఆలూరు మండల ప్రజాపరిషత్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే విరుపాక్షి





**ఆలూరు, జులై 20 (పీపుల్స్ మోటివేషన్):-**

శనివారం ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండల కేంద్రంలో జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే విరుపాక్షి ఆలూరు మండలంలో ఉండే ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ఇది ఒక మంచి వేదిక. ముందుగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే విరుపాక్షి గారిని సన్మానించడం జరిగింది ఆ తర్వాత అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరైరు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాకాలం విచ్చేస్తున్న సందర్భంగా ముందుగా గ్రామాలలో అతి సార వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పరిశుభ్రత ఉండేటట్లు చేయాలని మురికివాడలో శానిటేషన్లు చేసి గ్రామాలు నీటిగా ఉండేటట్లు చూడాలని అదేవిధంగా గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు ప్రమాద స్థాయిలో ఉంటే వాటికి సత్వర చర్యలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా గ్రామాల్లో తాగునీటి సమస్య వెంటనే పరిష్కరించాలని ఎక్కడైనా రోడ్లు గుంతల మయంగా ఉంటే మట్టితో పూడ్చాలని తెలపడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్క అధికారి ప్రోటోకాల్ పాటించాలి ప్రోటోకాల్ పాటించని యెడల పై అధికారుల దృష్టికి తీసుకుపోయి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నిరంతర వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాగల 24-48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది**
**అందువలన జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేయడం జరిగింది**
**ప్రజలు ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేయాలి**
**వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**




**వనపర్తి, జులై 20 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలోని జిల్లాల గిరిధర్ మాట్లాడుతూ.. ఏ సమయంలో అయినా ఏలాంటి ప్రమాదం తలెత్తిన క్షణాలలో అక్కడకు చేరుకొనే విదంగా పోలీస్ యంత్రాంగం సిద్దం విపత్కర సమయాల్లో సహాయం కోసం డయల్100కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అంధిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడుతాం అని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎ లాంటి సమస్య తలెత్తినా వెంటనే స్థానిక పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,జిల్లా ప్రజలకు సూచించారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. రాగల 24-48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని, ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా త్వరితగతిన పోలీస్ అధికారులు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుంది. పోలీసు యంత్రాంగ%శీ% నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే,స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని,అధికారుల సూచనలను పాటిస్తూ రక్షణ పొందాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రజలు పోలీసు వారి సలహాలు,సూచనలు పాటించాలన్నారు. కృష్ణానది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా అమరచింత,పెబ్బేరు, చిన్నంబావి మండలాలో నదీతీర గ్రామాల ప్రజలు, జూరాల ప్రాజెక్టు పరిసరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే వాగులు వంకలు మత్తడి దూకే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు తమ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాటి వద్దకు వెళ్లవద్దన్నారు. నిరంతర వర్షాల వల్ల వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది. కాబట్టి వాటి వద్దకు వెళ్ళరాదు. జలాశయాలు చెరువులు,వాగులు, ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు,ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు. పిల్లలు అసలే పోవద్దు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలనుగాని,వైర్లనుగానీ చేతులతో తాకవద్దు. చెట్ల కింద, పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ,విద్యుత్, ఆర్%డ%బి,వైద్య శాఖాధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్లపై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా,ఉధృతంగా ప్రవహించినా అక్కడికి గ్రామ ప్రజలు వెళ్లకుండా,రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు,కుంటలు,అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు,వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని,ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.

# బోధనలో వినూత్న విధానాలు అవలంభించాలి మండల విద్యాధికారి జయరాములు





**విద్యార్థుల అభ్యసనలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కీలకం జిల్లా సెక్టోరల్ అధికారి యుగంధర్**

**శ్రీరంగాపూర్ /వనపర్తి, జులై 20 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి అధ్యక్షతన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీరంగాపూర్ మండల విద్యాధికారి జయరాములు, వనపర్తి జిల్లా సెక్టోరల్ అధికారి యుగంధర్ పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా ప్రగతి గురించి వివరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం, పాఠశాల నిధుల గురించి సమీక్షించడం జరిగింది. అనంతరం విద్యార్థుల ప్రగతిని ప్రదర్శించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి జయరాములు గారు ప్రసంగిస్తూ బోధనలో వినూత్న పద్ధతులు,బోధనోపకరణాలను ఉపయోగించడం ద్వారా బోధనలో ఆసక్తిని రేకెత్తించి విద్యాప్రమాణాలను పెంచవచ్చున్నారు. జిల్లా సెక్టోరల్ అధికారి యుగంధర్ గారు ప్రసంగిస్తూ పిల్లల అభ్యసనలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సమావేశంలో ఉపాధ్యాయులు మోహన్ రాజు , వసంతపురం రాజు , చిన్న స్వామి ,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ,చంద్రశేఖర్ , తస్లీమా బేగం, అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । జులై । 21 । 2024
జనరల్ న్యూస్


# తహశీల్దార్‌కు ముదిరాజుల వినతిపత్రం

**శ్రీరంగాపూర్/ వనపర్తి, జులై 20 (పీపుల్స్ మోటివేషన్):-**

ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలని వనపర్తి జిల్లా ముదిరాజ్ జిల్లా డైరెక్టర్ మనోహర్ అన్నారు. ముదిరాజులను బిసి డి నుంచి బిసి ఎ లోకి మార్చి సంపూర్ణ హక్కులు కల్పించాలని శనివారం శ్రీరంగాపూర్ మండల తహశీల్దార్ కి మురళి గౌడ్ కి స్థానిక ముదిరాజ్ సంఘ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం ముదిరాజ్ లకు అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి 75% సబ్సిడి మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు కాళ్ల నరసింహ, ఉపాధ్యక్షులు ఎర్ర కృష్ణయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సోప్పరి వెంకటయ్య, బి.ఈశ్వర్, బి. వెంకటయ్య, బి.విష్ణు, బి.కృష్ణయ్య, ఎం.రఘు, జి.రామకృష్ణ, బి.మూర్తి, బి.అంజి, బి.సూరి, కె. రాఘవేందర్, బి. బుచ్చన్న, బి.గటయ్య, ఎస్. చెన్నయ్య,



కె.నరసింహ,జి.అంజి, ఎస్ అంజి, జి.వెంకటయ్య, బి.వెంకటయ్య, రమేష్,బిచ్చన్న, బిసన్న,వెంకటాపూర్ సంఘ సభ్యులు ఎస్ సురేష్ పెద్ద కురుమన్న,వీరాంజనేయులు రవి %౩%.లక్ష్మయ్య జి రాజు జి కురుమూర్తి .జి అంజి వెంకటేష్.ఎస్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ నుంచి నగరానికి డ్రగ్స్

**నలుగురి అరెస్ట్..డ్రగ్స్ స్వాధీనం**

**హైదరాబాద్,జూలై20(పీపుల్స్ మోటివేషన్) :**

రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులు, వ్యాపారవేత్తలే లక్ష్యంగా విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్‌ఓటీ శంషాబాద్, మాదాపూర్ పోలీసులు సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి.. వారి నుంచి 1,250 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.7 కోట్లు ఉంటుందని తెలిపారు. నిందితులు నలుగురూ రాజస్థాన్‌కు చెందిన వారేనని సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి మీడియాకు వెల్లడించారు. హెరాయిన్‌ను చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి.. బస్సుల్లో తీసుకొస్తున్నట్లు చెప్పారు.

# కాంగ్రెస్ కుట్రలు గోదావరిలో కొట్టుకు పోయాయి

**కాళేశ్వరం సగర్వంగా సలాం చేస్తోంది: కెటిఆర్ ట్వీట్**

**హైదరాబాద్,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయని.. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం సగర్వంగా తలెత్తుకుని సలాం చేస్తోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద పోటెత్తుతున్నది. మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ ఆ పార్టీకి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ సర్కారుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పోటెత్తిన వరదకు దుష్టశక్తుల పన్నాగాలే పటాపంచలయ్యాయన్నారు. కేసీఆర్ సమున్నత సంకల్పం.. జై కొడుతోంది.. జల హారతి పడుతోందని పేర్కొన్నారు. లక్షల క్యూసెక్కుల గంగా ప్రవాహంలో లక్షకోట్లు వృధా చేశారనే విమర్శలే గల్లంతయ్యాయన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మాత్రం.. మొక్కవోని దీక్షతో నిలబడిందన్నారు. కొండంత బలాన్ని చాటిచెబుతోందని పేర్కొన్నారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా.. దశాబ్దాలుగా దగాపడ్డ.. ఈ తెలంగాణ నేలకు ఇప్పటికీ.. ఎప్పటికీ.. మేడిగడ్డే మన రైతుల కష్టాలు తీర్చే 'మేటి'గడ్డ అన్నారు. కాళేశ్వరమే కరువును పారదోలే 'కల్పతరువు' అని తెలిపారు. బురద రాజకీయాలను భూస్థాపితం చేసిన ఈ మానవ నిర్మిత అద్భుతానికి. కేసీఆర్ సర్‌కు తెలంగాణ సమాజం పక్షాన మరోసారి సెల్యూట్' అంటూ ట్వీట్ చేసిన కేటీఆర్.. ఈ సందర్భంగా గోదావరిలో వరదకు సంబంధించిన వీడియోను సైతం జతం చేశారు.

# రాష్ట్రంలో దాడులు ఆపాలి

**హత్యలపై పార్లమెంటులో లేవనెత్తుతాం**

**రాజ్యసభ వైసీపీ ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి**

**అమరావతి,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

నెల రోజుల టీడీపీ పాలనలో జరిగిన హత్యలు, దాడులపై పార్లమెంట్‌లో గళమెత్తుతామని రాజ్యసభ వైసీపీ ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి అన్నారు. ఏపీలో వైసీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వినుకొండలో వైసీపీ నేత రషీద్ హత్యను ఎంపీ ప్రస్తావించారు. బాధితుణ్ని కత్తితో చేతులు నరికి, తీవ్రంగా గాయపరిచి చంపడం దారుణం అని ఎంపీ అన్నారు. వైసీపీ కార్యకర్తలు, నేతలపై దాడులు చేయకుండా సీఎం చంద్రబాబే వారి పార్టీ కేడర్‌ను ఆపాలన్నారు. ఈనెల 22నుంచి జరిగే ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రంలో పరిస్థితులపై వైసీపీ ఎమ్మెల్యేలు నిరసన తెలపనున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఏపీలో జరిగే దాడులను దేశ ప్రజలకు సైతం తెలియజేస్తామని అయోధ్య రామిరెడ్డి అన్నారు. అందు కోసం ఫొటో గ్యాలరీ ఏర్పాటు చేస్తామని ఎంపీ వెల్లడించారు. ఏపీ పరిస్థితులు వివరించేందుకు ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అపాయింట్మెంట్ కోరినట్లు తెలిపారు. ఈనెల 24న మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో చేసే ధర్నాకు అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తామని అయోధ్య రామిరెడ్డి చెప్పుకొచ్చారు. అయితే ఏపీలో శాంతిభద్రతలు అదుపుతప్పాయంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈనెల 24న ఢిల్లీలో ధర్నా చేస్తామంటూ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. వినుకొండలో హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి పరామర్శించారని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ పరిస్థితులపై ఢిల్లీలో ధర్నా చేసి అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి రాష్ట్ర పరిస్థితులపై వివరిస్తామని చెప్పారు. రాష్ట్రపతి పాలనకు సైతం డిమాండ్ చేయనున్నట్లు ఎంపీ అయోధ్య రామిరెడ్డి వెల్లడించారు.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రత

(మొదటి పేజీ తరువాయి)

భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని.. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దారుణంగా దాడులు జరుగుతున్నాయన్నారు. వినుకొండలో జరిగిన హత్యా ఘటన పరాకాష్ట. వీడియో దృశ్యాలు చూస్తే.. ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా జరుగుతున్నాయి. ప్రజలందరూ చూస్తుండగా, నడిరోడ్డుమీద కత్తితో జరిగిన దాడి అత్యంత అమానుషం. అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులకు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఇది. రషీద్ వైన్‌షాపులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. జరిగిన ఘటనను వక్రీకరించడానికి ఎల్లోమీడియా సహాయంతో ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోంది. ఏదో బైక్ కాల్చిన ఘటనకు, జరిగిన దారుణహత్యకు ముడిపెట్టే ప్రయత్నంచేస్తున్నారు. కాలిన బైక్.. వైఎస్సార్‌సీపీ వాళ్లది, దీనికి సంబంధించిన కేసు కూడా నమోదయ్యింది. దాన్ని ట్విస్ట్ చేసి నానా తప్పుడు రాతలు రాస్తున్నారు.' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల మీద దారుణంగా దాడులు జరగుతున్నాయన్నారు. వినుకొండలో జరిగిన హత్యా ఘటన పరాకాష్ట అన్నారు. వీడియో దృశ్యాలు చూస్తే ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా జరుగుతున్నాయో తెలుస్తుందన్నారు. ప్రజలందరూ చూస్తుండగా, నడిరోడ్డుమీద కత్తితో జరిగిన దాడి అత్యంత అమానుషమన్నారు. రాజకీయ ప్రత్యర్థులకు, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఇది అంటూ మాజీ సీఎం విరుచుకు పడ్డారు. జరిగిన ఘటనను వక్రీకరించడానికి ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. ఇప్పటి వరకు 36 మంది రాజకీయ హత్యలకు గురయ్యారన్నారు. వేయికిపైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయన్నారు. తన సొంత పార్లమెంటు నియోజకవర్గంలో, తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడులు చేశారన్నారు. టీడీపీ మనుషులను అక్కడ కావాలని ఉంచేలా పోలీసులతో ఎ÷–లాన్‌చేసి దాడులు చేశారని అన్నారు. మాజీ ఎంపీ రెడ్డప్ప, న్యాయవాది అయిన రెడ్డప్ప ఇంటికి వెళ్తే దాడులు చేశారన్నారు. తప్పులు వారు చేసి తిరిగి వైసీపీ వాళ్లమీద కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ప్రజాస్వామ్యానికి విలువ ఏముంటుందన్నారు. ఢిల్లీలో ధర్నా, నిరసన కార్యక్రమానికి సంబంధించి ఒక్కో ఎంపీకి, ఒక్కో బాధ్యత అప్పగించాలని జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. గత ఎన్నికల్లో మనం 86శాతం సీట్లను గెలిచామన్నారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు... ఓటు వేయని వారికి కూడా ఇంటింటికీ వెళ్లి పథకాలు ఇచ్చామన్నారు. ప్రజలిచ్చిన వాగ్దానాల అమలు కాకపోవడంపై ఎవ్వరూ ప్రశ్నించకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఎక్కడ కార్యకర్తలకు నష్టం జరిగినా వెంటనే స్పందించడం, వారిని కాపాడుకోవడం బాధ్యత అని చెప్పుకొచ్చారు. కార్యకర్తలందరి తరపున గట్టిగా నిలబడాలన్నారు. రాష్ట్రంలో వైయస్సార్‌సీపీకి లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని... వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. 'మన పోరాటం ద్వారా గట్టి ఒత్తిడి తీసుకురావాలి' అని ఎంపీలకు జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశర చేశారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదు

**పోలీస్ రాజ్యంగా మారిన తెలంగాణ**

**ఈటెల రాజేందర్ విమర్శలు**

**హైదరాబాద్,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో కంటే.. రేవంత్ ప్రభుత్వంలోనే పోలీసులు రెచ్చిపోతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు మాత్రమే ఓటర్లు కాదు.. ప్రజలే మళ్లీ ఓట్లు వేయాలని రేవంత్ గుర్తుంచుకోవాలని అన్నారు. నిరుద్యోగుల సమస్యలపై శనివారం బీజేవైఎం మహాధర్నా చేపట్టింది. ఈ మహాధర్నాలో ఈటల రాజేందర్ పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఐదేళ్ల తర్వాత ప్రజల దగ్గరకు రావాలని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రేవంత్‌కు వందేళ్ల కోసం ప్రజలు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. భేషజాలకు పోకుండా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ ఇచ్చిన హామీలనే నిరుద్యోగులు అడుగుతున్నారని గుర్తుచేశారు. అమలు చేసే దమ్ముంటేనే ఎన్నికల్లో హామీలు ఇవ్వాలని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అంతిమ నిర్ణేతలని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. గ్రూప్ – వన్‌లో 1:100 ప్రకటించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఇంట్లో ఇబ్బంది లేకపోవచ్చు కానీ నిరుద్యోగులది ఇల్లు గడవని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళ్ల కిందకి నీళ్లు వస్తే.. రేవంత్ రెడ్డికి తెలుస్తుందని చెప్పారు. రేవంత్ చేసే మంచి, చెడు ఏంటో నిరుద్యోగులు లెక్క కడుతున్నారని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు.

# పార్టీలకతీతంగా సంత స్థలాన్ని కాపాడుకుందాం

**వేణుగోపాల స్వామి కమిటీ సంత సభ్యులు**



**పెబ్బేరు, జూలై 20 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో శనివారం వేణుగోపాల స్వామి కమిటీ,అదేవిధంగా సంత సభ్యులు ప్రెస్ క్లబ్బు మీటింగులోతెలపడం జరిగింది. సంత విషయంలో గతంలో కొంత స్థలము పూజారులకు,కాకుండా ఎమ్మార్వో మీద పేరు చేశామని చెప్పారు.ప్రజాప్రతినిధులు, సంత స్థలము ఎక్కడ పోలే దని, చాలా మీటింగు సందర్భాలలో చెప్పారు అదేవిధంగామాజీ మంత్రికి పాలాభిషేకం కూడా చేశారు. వేణుగోపాల స్వామి గుడి పూజారులకు పూజ చేసినంత కాలము దానిమీదనే లబ్ధి పొందాలని ఆ రోజుల్లో ఇవ్వడం జరిగింది. స్థలము 30 ఎకరాల 19 గుంటలు, హైకోర్టు నుంచి అనుకూలంగా తీర్పు రావడం, సంతసభ్యులు,అదేవిధంగా, వేణుగోపాలస్వామి కమిటీ సభ్యులు,ఆందోళన వ్యక్తపరిచారు. దాదాపుగా 40 సంవత్సరాల క్రితం అప్పటికి కిష్టారెడ్డిపేట సంత అనేవారు, అక్కడి నుంచి ఇక్కడ మార్పు చేయడం జరిగింది. అదేవిధంగా మన దేశంలో దాదాపుగా కొన్ని రాష్ట్రాల నుంచి వ్యాపారం వ్యాపారం కొరకు ఇక్కడ రావడం జరుగుతుంది.ఈ విషయం అందరికీ బహిర్గతం కావడంతో, చిన్న చితక పెద్ద వ్యాపారులతో సహా వ్యాపారం తగ్గుముఖం కావడంతో పెబ్బేరు మున్సిపాలిటీ మండలం పరిధిలో జనం కూడా ఆందోళనకు గురయ్యారని కమిటీ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఈ సంత విషయంలో సుప్రీంకోర్టు కైనా వెళ్లి న్యాయం జరిగేలా న్యాయం చేసుకుందామన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

**చెన్నారావుపేట, జులై 20 (పీపుల్స్ మోటివేషన్):-**



వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ పరిధిలోని చెన్నారావు పేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలతో పాటు స్టేషన్ భవనం పై వున్న సెంట్రి పోస్ట్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ వున్న ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టాలని పోలీస్ కమిషనర్ అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ అడిగితెలుసుకోవడంతో పాటు, పెండింగ్ కేసులు, దర్యాప్తు వున్న కేసుల వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఎస్. ఐ అరుణ్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ సందర్భంగా సిపి పలు కేసులకు సంబంధించిన కేసు డైరీ లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, నెక్కొండ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ చంద్రమోహన్ చెన్నారావుపేట ఎస్సై అరుణ్ కుమార్ చెన్నారావుపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం చెన్నారావుపేట పేట మండలంలోని పదహారు చింతల తండా లో ఇటీవలే జంట మర్డర్లు జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుల కుటుంబ సభ్యులతో మరియు గ్రామస్తులతో మాట్లాడి మండలంలో కానీ తండాలలో కానీ ఎలాంటి అల్లర్లు జరగకుండా పకడ్బందీగా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పదహారు చింతల తండ మాజీ సర్పంచ్ గణేష్, కుటుంబ సభ్యులు తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ(డి వై చానల్) విలేకరి భాస్కర్‌ను పరామర్శించడం



**కాంగ్రెస్ శ్రేణులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్**

**పెబ్బేరు, జూలై 20 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలో ఈనెల 18వ తేదీ గురువారం సాయంత్రం సుభాష్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు రుణమాఫీ సంబరాలు జరుపు సమయంలో వేడుకను ఒక ఆటో పైనుంచి కవర్ చేసిన డీవై ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేస్తున్న పెరుమాల్ల భాస్కర్ అను విలేకరి ప్రమాదవశాత్తు కిందపడి మోకాలు దగ్గర ఫ్రాక్చర్ కావడం జరిగింది. ఇట్టి విషయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశానుసారం బాధితున్ని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, దయాకర్ రెడ్డి( కెడీఆర్ ),జగదీశ్వర్ రెడ్డి వారితో పాటు పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ పరామర్శించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

**అత్యతంత సుందరగా ఆలయ అలంకరణ**

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

**సిసి కెమెరాల ఏర్పాటు..పటిష్ట బందోబస్తు**

**హైదరాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్) :**

ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ శుక్రవారం తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్రత్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ - 99592 26147, జేబీఎస్ - 99592 26143, ఎంజీబీఎస్ - 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు.సికింద్రాబాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు.ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

# నిరుద్యోగ్ భృతిపై మోసం

**జాబ్ క్యాలెండర్ ఊసే లేదు**

**యువమోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుంటోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. 'కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# ముంబైలో భారీ వర్షాలకు కూలిన పాత భవనం

**ఇద్దరు మృతి..మరో ముగ్గురికి గాయాలు**

**ముంబయి,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

గత కొద్ది రోజులుగా ముంబయిలో కురుస్తున్న భారీ వర్షాలతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా శనివారం ఓ భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గ్రాంట్ రోడ్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉదయం 10.30గంటలకు భారీ వర్షాల కారణంగా శనివారం ఓ భవనంలోని ఒక భాగం కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపపడ్డారు. భవనంలోని ఒక భాగం పూర్తిగా కూలిపోగా, మరికొంత భాగం ప్రమాదకరంగా వేలాడుతూ ఉంది. కాగా అగ్నిమాపక సిబ్బంది ఇప్పటి వరకు 13 మందిని రక్షించారు. భవనంలోని నివాసితులు శిథిలాల కింద చిక్కుకొని ఉంటారని, వారిని బయటకు తీయడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు.



# మా ఎమ్మెల్యేలు బెదిరించి చేర్చుకుంటున్నారు





**రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడు జరుగుతోంది**

**నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు**

**గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం**

**హైదరాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని.. స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉంటుందని.. వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తూ.. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్ తెలిపారు. మెగా డీఎస్సీ అని చెప్పారు కానీ వేయలేదు. నిరుద్యోగ భృతి 4 వేలు ఇవ్వలేదు. అన్నింటికి మించి సిటీ సెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను బయటకు ఈడ్చుకొచ్చి హింసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ ఉన్న విద్యార్థులపై దాడులు చేసి అప్రజస్వామికంగా వ్యవహరించారని వివరించి చెప్పామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ టికెట్ మీద గెలిచి.. కాంగ్రెస్ టికెట్‌పై పార్లమెంట్‌కు పోటీ చేశారు. మ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయంలో జరుగుతన్న అగౌరవాన్ని కూడా వివరించాం. ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ చెప్పారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా చూస్తానని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని గవర్నర్ చెప్పారు. ఇక్కడితో ఆగకుండా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండే పెద్దలను కలిసి కాంగ్రెస్ పార్టీ నిర్వాకాన్ని వివరిస్తాం. రాష్ట్రపతిని కూడా కలిసి చెబుతాం. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే వరకు, గ్రూప్-2, 3 పోస్టులు పెంచేదాకా, నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్‌ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని, కాలె వెంకటేశ్,గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తదితరులు కెటిఆర్ వెంట ఉన్నారు.

# రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్

**సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు**

**కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు**

**అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం**

**తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి**

**వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వల్లనే దేశంలో సంకీర్ణ రాజకీయ శకం మొదలయ్యిందన్నారు. ఎందరో ఆయన నీడలో రాజకీయ జీవితాన్ని పొందారని అన్నారు. హైదరాబాద్ కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశానికి సంకీర్ణ రాజకీయాలు ఎన్టీఆర్ నేర్పించారన్నారు. ఎంతో మందిని రాజకీయాలకు పరిచం చేసిన వ్యక్తని అన్నారు. పది మందిని ఆదుకునే గుణం కమ్మవారిదని చెప్పారు. వారు తమ సమజమైన ఆదుకునే గుణంతో మరింతగా ఎదగాలని ఆకాక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కష్టపడేతత్వం కమ్మవారిదని, అలా ఎన్నో రంగాల్లో వారు రాణిస్తున్నారని అన్నారు. కమ్మల కష్టానికి గుర్తింపు అవకాశాలు ఉంటాయని చెప్పారు. మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మవారికి ఉందన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకు ఒక బ్రాండ్ అని లీడర్ షిప్ కు ఒక కబ్రాండ్ అని అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులను ఒక్క దగ్గర చేర్చడం అభినందనీయమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2023కి ముందే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. ఎన్నికలు, ఇతర పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదని పేర్కొన్నారు. 90 రోజుల్లోనే అన్ని ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ఘనంగా నిర్వహించారని వివరించారు. కమ్మ అంటే అమ్మలాంటి వారు. అమ్మ బిడ్డ కడుపు చూస్తుంది.. కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారు. వారు కష్టపడి పంటలు పండించాలి.. పది మందికి ఉపయోగపడాలి అనుకుంటారు. నేను ఎక్కడ ఉన్నా... వారు నన్ను ఎంతో ఆదరిస్తారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నా. ఎన్టీఆర్ లైబ్రరీలో చదివిన చదువు మమ్మల్ని ఉన్నత స్థానాలకు తెచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కమ్మ భవనం నిర్మాణానికి కేటాయించిన భూమిని అప్పగిస్తామని, నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నవారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.ఇకపోతే జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ప్రభావం పూర్తిగా తగ్గిందని అన్నారు. జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు లాంటి వారు లేకపోవడంతో లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో తెలుగు వారంతా నాయకత్వం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి, సీతక్క, నటుడు మురళీ మోహన్ , కాంగ్రెస్ నేత జటట్ఇ కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతల ఆందోళనలుచూసి ఎన్నాళ్లయ్యింది

**ఫోటోను షేర్ చేస్తూ..కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ వ్యాప్తంగా కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని, ప్రతి రోజు, ప్రతి గంట.. రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో కరెంట్ కోతలు ఉంటున్నాయని బిఆర్‌ఎస్ విమర్శిస్తోంది. కరెంట్ కోతలు నిరంతరం విధిస్తుండడంతో అటు అన్నదాతలు, ఇటు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రైతులు సబ్ స్టేషన్లను ముట్టడిస్తూ తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ కోతలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణలో కరెంట్ కోసం అన్నదాతల నిరసనలు చూసి యుగాలు అయిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది మార్పు మహత్యం అని ఆయన విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం చేగుంట గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి కరెంట్ కోతలు ఉన్నాయి. కరెంట్ కోతల కారణంగా వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నామని నిరసన వ్యక్తం చేస్తూ నిన్న సబ్‌స్టేషన్‌కు తాళం వేశారు రైతులు. కరెంట్ సరిగా లేకపోవడం కారణంగా గ్రామంలో కూడా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు మండిపడ్డారు. రైతుల ధర్నాకు సంబంధించిన దృశ్యాలను కేటీఆర్ తన ట్వీట్‌కు ట్యాగ్ చేశారు.

# కవి జయరాజ్‌కు గుండెపోటు

**హుటాహుటిని నిమ్స్‌కు తరలింపు**

**హైదరాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్ గుండెపోటుకు గురయ్యారు. శనివారం ఉదయం ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు నిమ్స్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. కాగా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన కృషికిగాను తెలంగాణ ప్రభుత్వం 2023లో కాళోజీ నారాయణ రావు అవార్డును అందించిన విషయం తెలిసిందే. మహబూబాబాద్ జిల్లాకు చెందిన జయరాజ్ చిన్నప్పటి నుంచి ఎన్నో కష్టాలను అనుభవించి కవిగా పేరు తెచ్చుకున్నారు. మహబూబాబాద్ మండలం గుమ్మనూర్ లో గోడిశాల చెన్నమ్మ, గొడిశాల కిష్టయ్య దంపతులకు జన్మించారు జయరాజ్. పేద దళిత కుటుంబానికి చెందిన జయరాజ్ వివక్షత లేని సమ సమాజం కోసం తన సాహిత్యాన్ని సృజించారు. పేద దళితకుటుంబానికి చెందిన జయరాజ్ వివక్షలేని సమాజం కోసం కృషి చేశారు. బుద్ధుడి బోధనల ప్రభావం ఆయనపై చాలానే ఉంది. అంబేద్కర్ రచనలతో స్పూర్తి పొందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పల్లెల్లో తిరుగుతూ తన ఆటపాటల ద్వారా ప్రజల్లో ఉద్యమ భావజాలాన్ని రగిలించారు. ప్రకృతి గొప్పతనాన్ని వర్ణిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం పలు పాటలు రాశారు. మనిషికీ, ప్రకృతికీ ఉన్న అవినాభావ సంబంధాన్ని తన సాహిత్యం ద్వారా సున్నితంగా విశ్లేషించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పల్లె పల్లెనా తిరుగుతూ.. తన ఆట పాట గానం ద్వారా ప్రజల్లో తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ భావజాలాన్ని రగిలించిన ప్రజా కవిగా జయరాజు కృషి చేశారు. ప్రకృతి గొప్పతనాన్ని వర్ణిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం పలు పాటలు రచించారు. మనిషికీ ప్రకృతికీ ఉన్న అవినాభావ సంబంధాన్ని తన సాహిత్యం ద్వారా సున్నితంగా విశ్లేషించారు. ఈ మేరకు వారు ముద్రించిన పలు పుస్తకాలు ప్రజాదరణ పొందాయి. తెలంగాణ బతుకు ఛిద్రమైన జాడను తన పాటల్లో పట్టి చూపించిండు. ప్రజల గుండెల్లో చిరకాలం యాదికుండే పాటలు రాసిన జానపద గాయకుడు విప్లవోద్యమంలో అనేక పాటలకు ప్రాణం పోసిండు. పోరాడకుంటే బతుకు మారదని, తన పాటలు, రచనల ద్వారా ప్రజలకు దోపిడి మర్మాన్ని విప్పి చెప్పిండు. జయరాజు పాటలు ప్రజలను ఉద్యమ బాటలో నడిపిస్తయి. జోలాలీ పాటవింటే వందకోట్ల భారతీయుల కన్నీటి కథ మన కండ్లముందు ఉంటది. తన స్నేహితుడు చేరాల కనుమూసినపుడు ' నిన్నెట్లా మరిచిపోదును చేరాల..' అన్న పాట ఆయన కలం నుంచి పట్టిన తొలి పల్లవి. కాచినపల్లి ఎన్‌కౌంటర్ పై రాసిన పాట ప్రతి హృదయాన్ని కదిలించింది. ఆకలి, పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, పాలకుల పీడనవంటి దీర్ఘకాలిక సమస్యలను పాటగట్టి జనాన్ని పోరుబాట పట్టిచ్చిండు. అడవిలో అన్న సినిమాకు హైలెట్‌గా నిలిచిన 'వందనాలమ్మ పాట' జయరాజ్ కలం నుంచి వచ్చిందే. దండోరా సినిమాలోని కొండల్లో కోయిల పాటలు పాడాలి అనే పాటను జయరాజ్ రాశారు.

తెలుగు దినపత్రిక


# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం । జూలై । 21 । 2024



# సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత





(మొదటి పేజీ తరువాయి)

వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది.నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చ్‌లోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2 లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం. మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల విభాగం ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్శిటీలను పరిశీలించి.. స్కిల్ వర్శిటీ నమూనా ముసాయిదా తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్స్, బ్యాంకింగ్ ÷నాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులు ప్రవేశపెడతారని అన్నారు. తొలి ఏడాది 2 వేల మందితో ప్రారంభించి క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారని వివరించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను హాజరు పర్చండి**

**నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు**

**హైదరాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావు ఏ2గా, తిరుపతన్న ఏ3గా, భుజంగరావు ఏ4గా, రాధాకిషన్ రావు ఏ5గా ఉన్నారు. ఈ నలుగురు ఇటీవల దాఖలు చేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి క్రిమినల్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. లాగే ఈ కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు అయ్యింది. నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్‌పై పోలీసులు రిమాండ్ చేశారు. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు అయ్యింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

## వర్షాలతో పునరావాస గ్రామాల్లో ఆందోళన

**వరద ఉధృతి వస్తుందన్న భయంతో జీవనం**

**జంగారెడ్డిగూడెం,జూలై20(పీపుల్స్ మోటివేషన్) :**

గోదావరి, శబరి నదుల ప్రవాహ ఉధృతికి పోలవరం నిర్వాసిత మండలాలైన విఆర్.పురం, చింతూరు, ఎటపాక, కూనవరంలో గ్రామాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. వరద పెరిగితే గతేడాది లాగే మళ్లీ జలదిగ్బంధం తప్పదన్న ఆందోళనలో ఉన్నారు. వరదలకు పోలవరం నిర్మాణంలో లోపాలే కారణమని అంటున్నారు. గతేడాది ఎగువున కురిసిన భారీ వర్షాలకు ఉప్పొంగిన గోదావరి పోలవరం నిర్వాసిత మండలాలను నిలువునా ముంచేసింది. గతంలో ఎంత వరద వచ్చినా త్వరగానే తగ్గిపోయేదని ప్రస్తుతం తెలియని పరిస్థితి ఉందని ఎటపాక వాసులు వాపోయారు. వరద ప్రభావం ఇంతలా పెరగడానికి ప్రణాళిక లేని పోలవరం నిర్మాణమే కారణమని బాధితులు అంటున్నారు. ప్రభుత్వం నుంచి అందే సహకారం అంతంత మాత్రంగానే ఉందని ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరద ప్రాంతాల్లోని ముంపుకు గురైన లంక గ్రామాలు, పునరావాస కేంద్రాల్లో సహాయక చర్యలు తీసుకోవాల్సి ఉంది. వరదల కారణంగా అల్లాడుతున్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎపిలో ఎడతెరిపి లేకుండా వర్షం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలోని విద్యా సంస్థలన్నింటికీ సెలవు ప్రకటించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రామరాజుపాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది. దీంతో కేడీపేట-చింతపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉధృతి పెరిగింది. మరోవైపు వట్టిగెడ్డ జలాశయం పొర్లుకాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. చింతూరు-కుయుగురు మధ్య వంతెన పై నుంచి వాగు ప్రవహిస్తుండటంతో..ఏపీ, ఒడిశా మధ్య రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వర్షాల కారణంగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పులిచింతల ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం వంద అడుగులకు చేరుకుంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరి పంట నీటిలోనే నానుతోంది. కోనసీమ, కాకినాడ జిల్లాల్లో 12 వేల హెక్టార్లకుపైగా వరి నాట్లు నీటమునిగాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా ఉంది. ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట వద్ద 7.8 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి 3 లక్షల 9 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని గండి పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీరు చేరింది. అమ్మవారి ఆలయం వద్ద ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. వరద పెరుగుతున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు. ఆ ఆలయం నుంచి పాపికొండల విహారయాత్ర నిలిచి పోయింది.

## అనకాపల్లి-రాజమండ్రి రహదారి విస్తరణ

**ఎన్నికల హామీల అమలుకు కృషి: సిఎం రమేశ్**

**అనకాపల్లి,జూలై20(పీపుల్స్ మోటివేషన్) :**

అనకాపల్లి నుంచి రాజమండ్రి వరకు జాతీయ రహదారి అరులైన్లు విస్తరించేలా త్వరలో చర్యలు తీసుకుంటామని ఎంపీ సీఎం రమేష్ వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చోడవరం - మాడుగుల నియోజక వర్గాల మధ్య 5000 ఎకరాలతో సెజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే నక్కపల్లిలో సెజ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసేలా సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. అనకాపల్లి పార్లమెంటు పరిధిలో కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీలో మంత్రులను కలుస్తామని చెప్పారు. ఎంపీ ల్యాండ్ నిధులతో అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని 1000 గ్రామాలకు పైగా ఆర్వో ఎ÷-లాంట్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ సీఎం రమేష్ పేర్కొన్నారు.

## తాలిపేరు పోటెత్తిన వరద

**భారీగా చేరిన వరదనీరు**

**భద్రాద్రి కొత్తగూడెం,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

చర్ల మండలంలోని తాలిపేరు మధ్య తరహా ప్రాజెక్టులోకి శనివారం భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఎగువ ప్రాంతమైన ఛత్తీస్‌గఢ్‌తోపాటు తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు ఈ జలాశయంలోకి వరద పోటెత్తింది. మరోవైపు.. ప్రాజెక్టు ఎగువ చింత వాగు, రొటీంత వాగులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. దీంతో తాలిపేరులోకి వరద ప్రవాహం భారీగా పెరుగుతోంది. ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి దాదాపు 69 వేల క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. మరోపక్క పగిడివాగు ఉధృతంగా ప్రవహిస్తూ గోదావరికి పరుగులు పెడుతోంది. భారీ వర్షంతో మన్యంలో వాగులు వంకలు పొంగుతుండటంతో కీకారణ్య గ్రామాల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. గత మూడు రోజులుగా రామచంద్రపురం గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. తాలిపేరు ప్రాజెక్టులో వరద పరిస్థితిని డీఈ తిరుపతి, ఏఈ ఉపేందర్ పర్యవేక్షిస్తున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో సీఐ రాజు వర్మ తాలిపేరు ప్రాజెక్టును సందర్శించి లోతట్టు ప్రాంతాల్లో వరద పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

## పాఠశాల పనివేళల్లో మార్పులు

**ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు టైమింగ్స్**

**హైదరాబాద్,జూలై 20(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

## క్రమంగా పెరుగుతున్న గోదావరి

**ఎగవ నుంచి భారీగా వస్తోన్న వరదనీరు**


**లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తం**

**భద్రాద్రి కొత్తగూడెం,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. పలు ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. ఈ క్రమంలో ఆయా ప్రాజెక్టుల పరిధిలోని లోతట్టు ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుపోతోంది. ప్రస్తుతం గోదావరి నీటిమట్టం 31.5 గా ఉంది. దీంతో అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అలర్ట్ చేశారు. మరోవైపు తాళిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66,900 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాలైన తాళి పేరు ప్రాజెక్టు, పెరూరు వైపు నుంచి వరద నీరు రావడంతో నది నీటిమట్టం ఇంకా పెరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు జాలారులు నదివైపు వెళ్లొద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాతో పాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరికి వరద పోటెత్తింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. వరద ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తుంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వచ్చే నాలుగు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం హెచ్చరించింది.

## జంగటనగరాల్లో ముసురు

**అధికారలను అప్రమత్తం చేసిన మేయర్**



**హైదరాబాద్,జూలై20(పీపుల్స్ మోటివేషన్):**

గ్రేటర్ హైదరాబాద్‌లో గత రెండు రోజులుగా వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌కు అతి భారీ వర్ష సూచన నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అప్రమత్తమైంది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్‌ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో డీఆర్‌ఎఫ్‌టీంలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలలో ఉన్న వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న చోట ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం అయితేనే బయటకు వెళ్లాలని నగర వాసులకు విజ్ఞప్తి చేశారు. వర్షాల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ డీఆర్‌ఎఫ్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# నేషనల్ క్రష్..అభిమానులు ఇచ్చిన ట్యాగ్

'యానిమల్'తో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్నారు బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత యూత్‌లో ఆమెకు ఫాలోయింగ్ విపరీతంగా పెరిగింది. దీంతో ఆమె నేషనల్ క్రష్‌గా గుర్తింపు సొంతం చేసుకున్నారు. అభిమానులు తనని 'నేషనల్ క్రష్' అని పిలవడంపై తాజాగా త్రిప్తి స్పందించారు. ఆ ట్యాగ్ విషయంలో తాను ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. ఎందుకంటే, యాక్టింగ్‌ను నేను సీరియస్‌గా తీసుకోలేదు. మొదటి సినిమా పూర్తైన తర్వాత కెరీర్‌ను విధికే వదిలేశా. 'ఒక సినిమా పూర్తి చేశా. అదృష్టం ఉంటే రెండో సినిమా రావొచ్చు' అనుకున్నా. అలాంటి సమయంలో 'లైలా మజ్ను' కోసం ఆడిషన్‌లో పాల్గొన్నా. ఆనాటి నుంచి యాక్టింగ్‌పై దృష్టిపెట్టా. నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారు. నేషనల్ క్రష్ అనేది నా దృష్టిలో ట్యాగ్ మాత్రమే కాదు. అభిమానుల ప్రేమ. వాళ్లు నన్ను అలా పిలుస్తున్నందుకు ఆనందంగా ఉన్నా. ఇది నాపై మరింత బాధ్యత పెంచింది. ప్రేక్షకులను అలరించే చిత్రాల్లో నటించాలని తెలియజేసింది' అని తెలిపారు. త్రిప్తి నటించిన సరికొత్త చిత్రం 'బ్యాడ్‌న్యూస్'. ఆనంద్ తివారీ దర్శకుడు. విక్కీ కౌశల్, అమీ విర్క్ కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య శుక్రవారం ఈసినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. మంచి టాక్ సొంతం చేసుకుంది.



# వెబ్ సీరిస్‌లపై దృష్టి పెట్టిన సమంత

ఒకప్పుడు వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద అలరించిన సమంత ఇప్పుడు ఓటీటీ వేదికగానూ సత్తా చాటుతున్నారు. ఇప్పటికే 'ఫ్యామిలీమెన్ 2'లో ఆమె నటనకు అందరూ ఫిదా అయ్యారు. ఇప్పుడు మరో సరికొత్త సిరీస్‌లోనూ సమంత నటించడానికి సిద్ధమయ్యారు. రాజ్ అండ్ డీకే సారథ్యంలో రూపొందబోయే పీరియాడిక్ ఫాంటసీ సిరీస్‌లో సమంత నటించబోతున్నారట. ఆదిత్య రాయ్‌కపూర్, వామికా గబ్బీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'తుంబాద్' వంటి మిస్టీరియస్ థ్రిల్లర్ తీసిన రాహి అనిల్ బార్వి దీనికి దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన వివరాలను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వెల్లడించనుంది. ఇప్పటివరకూ భారతీయ సినిమా తెరపై రాని సరికొత్త కథాంశంతో ఈ సిరీస్‌ను తీయబోతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. సిరీస్ చూస్తున్న ప్రేక్షకుడిని మరో సరికొత్త ఊహా ప్రపంచంలోకి తీసుకెళ్తుందట. మోసం, నమ్మకద్రోహం, ప్రేమ, త్యాగం ఇలా అన్ని అంశాలను మేళవించిన కథతో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. తొలుత దీన్ని సినిమాగా తీయాలనుకున్నా, తెరపై ఆవిష్కరించే అంశాలు ఎక్కువగా ఉండటంతో వెబ్‌సిరీస్‌గా మలిచారు. ఆదిత్యరాయ్ కపూర్‌కు ఇది రెండో వెబ్‌సిరీస్ ఆయన నటించిన 'ది నైట్ మేనేజర్' డిస్నీ?హాట్‌స్టార్ వేదికగా మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఇక సమంత రాజ్ డీకే దర్శకత్వంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో నటిస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకొంటోంది. వామికా గబ్బీకి ఇది ఐదో వెబ్‌సిరీస్. రాజ్ అండ్ డీకేల విషయానికొస్తే నెట్‌ఫ్లిక్స్ కోసం వాళ్లు చేసిన 'గన్స్ అండ్ గులాబ్స్' పర్వాలేదనిపించింది. ప్రస్తుతం 'ఫ్యామిలీమెన్ 3' చేస్తున్నారు. ఇది అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.


# నాని సరిపోదా శనివారంపై ఉత్కంఠ

స్టార్ హీరో నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' . నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బ్జడెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే నేడు ఎస్‌జే సూర్య పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. స్పెషల్ వీడియో విడుదల చేశారు. అప్పట్లో నరకాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడు. అతడు ప్రజల్ని బాగా హింసించేవాడు. అందుకే వాడిని వధించడానికి శ్రీ కృష్ణుడు సత్యభామతో కలిసి వెళతాడు. అంటూ హ్యాపి బర్త్ డే సర్ అంటూ విషెస్ తెలిపారు. ఇక ఈ సినిమాలో ఎస్‌జే సూర్య ఓ క్రూరమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. తన అరాచకాల్ని హీరో(నాని) హీరోయిన్‌తో కలిసి ఎలా ఎదిరించాడన్నది సినిమా కాన్సెప్ట్. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయికుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' సినిమా తర్వాత నాని - వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# సితార పుట్టిన రోజు... మహేశ్ స్పెషల్ వీడియో


శనివారం మహేశ్‌బాబు గారాలపట్టీ సితార పుట్టినరోజు .ఈ సందర్భంగా తన కుమార్తెకు ప్రత్యేకంగా విషెస్ తెలిపారు సూపర్‌స్టార్. సోషల్ మీడియా వేదికగా సితార ఫొటో షేర్ చేసిన ఆయన 'హ్యాపీ 12 మై సన్‌షైన్' అని పేర్కొన్నారు. మరోవైపు, నమ్రత సైతం ఇన్‌స్టా వేదికగా స్పెషల్ వీడియో షేర్ చేశారు. సితార చిన్నప్పటి ఫొటోలు వీడియోలు కలిపి ఓ వీడియో క్రియేట్ చేశారు. 'నా చిట్టి ప్రయాణ సహచరురాలికి జన్మదిన శుభాకాంక్షలు. వివిధ దేశాలు లెక్కలేనన్ని జ్ఞాపకాలు నువ్వు ఎల్లప్పుడూ నాకొక ట్రావెల్ గైడ్‌లా ఉంటూ ప్రతి ప్రయాణాన్ని ప్రత్యేకం చేశావు. ఈ క్షణాలు, జ్ఞాపకాలను సెలబ్రేట్ చేసుకుంటున్నా. ఐ లవ్ యూ మై స్వీట్‌హార్ట్' అని క్యాప్షన్ ఇచ్చారు నమ్రత. ఈ పోస్ట్‌కు స్పందించి పలువురు నెటిజన్లు సితారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. చిన్నప్పటి నుంచే సితార సేవా కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు సితార. గత ఏడాది తర పుట్టినరోజు పలువరు విద్యార్థినీలకు సైకిళ్లు బహుమతిగా ఇచ్చింది. ఇటీవల ఓ నగల దుకాణానికి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఆ ప్రకటన ద్వారా తాను అందుకున్న పారితోషికాన్ని సేవల కోసం వినియోగించారు. భవిష్యత్తుల్లో నటిని అవుతానని, మంచి అవకాశం వస్తే తప్పకుండా ఆ యాక్ట్ చేస్తానని ఇప్పటికే వెల్లడించారు. అందుకే డాన్స్ కూడా నేర్చుకుంటోంది.



# వివిధ్యంగా' క 'మూవీ నిర్మాణం

కిరణ్ అబ్బవరం నటించిన 'క' సినిమా నుండి కొన్ని రోజుల క్రితం టీజర్ విడుదలైంది. ఆసక్తికరంగా వున్న ఈ టీజర్ చూశాక, సినిమా వైవిధ్యంగా ఉంటుందని తెలుస్తోంది. సుజిత్, సందీప్ లు ఇద్దరూ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. సాయంత్రం మూడు గంటలు అవగానే ఆ గ్రామంలో చీకట్లు ముసురుకోవటం టీజర్ లో చూసాం. అలాగే కిరణ్ అబ్బవరం ఇందులో పోస్ట్ మేన్ గా కనిపిస్తాడు. ఒక వైవిధ్యమైన లుక్స్ తో ఈ సినిమా అతను వుండబోతున్నట్టుగా అర్థం అవుతోంది. అయితే ఈ టీజర్ లోనే ఒక డాగ్ ని కూడా చూస్తాము. ఆ డాగ్ సినిమాలో ఒక భాగం అని చెపుతున్నాడు కిరణ్ అబ్బవరం. మామూలుగా అయితే సినిమాలో కుక్కలు కావాలంటే ట్రైనింగ్ పొందిన డాగ్స్ ని తీసుకువస్తూ వుంటారు. కానీ ఈ సినిమాలో నటించిన డాగ్ మాత్రం ఆలా వచ్చింది కాదు. 'అది ఒక స్ట్రీట్ డాగ్, దాన్ని తెచ్చి సుమారు 8 నెలలు నేనే ట్రైనింగ్ ఇచ్చాను. నా దగ్గర ఉండేట్టు చేసుకున్నాను, ఆ తరువాత కొన్ని నెలలు దానికి సరైన ఆహారం అది ఇచ్చి నా దగ్గర అది పూర్తిగా మచ్చిక అయ్యాక, పూర్తి ట్రైనింగ్ ఇచ్చి అప్పుడు సినిమా చిత్రీకరణ కోసం దానితో పని చేశాం,' అని చెప్పారు కిరణ్ అబ్బవరం. ప్రస్తుతం ఈ డాగ్ కిరణ్ అబ్బవరం ఇంట్లో వుంది. ఈ సినిమాలో సెకండ్ హైయెస్ట్ పైడ్ యాక్టర్ ఎవరైనా వున్నారు అంటే అది ఈ డాగ్ మాత్రమే అని సరదాగా చిత్ర యూనిట్ సభ్యులు అనుకుంటూ వుంటారు. ఎందుకంటే స్ట్రీట్ డాగ్ అయినా, దానికి మంచి ఆహారం, దాని బాగోగులు చూసేందుకు గాను చాలా ఖర్చు పెట్టినట్టుగా తెలుస్తోంది. ఆ డాగ్ రోజు మాంసాహారం లేకపోతే ముద్ద ముట్టదు అని తెలిసింది. అందుకని ఈ డాగ్ సెకండ్ హైయెస్ట్ పెయిడ్ యాక్టర్ ఈ సినిమాలో అని అంటూ వుంటారు చిత్ర యూనిట్. సినిమాలో ఈ డాగ్ ఒక ప్రముఖ పాత్ర పోషిస్తుంది అని కూడా తెలిసింది.






Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com